నేరేడుచర్ల మేజర్ న్యూస్భారతీయ జనతా పార్టీ నేరేడుచర్ల పట్టణ కార్యాలయంలో రాబోయే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పట్టణ అధ్యక్షులు కొణతం నాగిరెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ సన్నాహక సమావేశం నిర్వహించబడిందిఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలతరెడ్డి హాజరై పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారుఈ సందర్భంగా చల్ల శ్రీలతరెడ్డి మాట్లాడుతూ, రాబోయే మున్సిపల్ ఎన్నికలను పార్టీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకోవాలని, ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజల మధ్యకి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విస్తృతంగా వివరించాలని సూచించారుమున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను ప్రజల దృష్టికి తీసుకెళ్లి, వాటికి బిజెపి మాత్రమే పరిష్కారం చూపగలదని నమ్మకం కలిగించాలన్నారుప్రతి వార్డులో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యంగా సమన్వయంతో పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ జెండా తప్పకుండా ఎగురవేస్తామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తల అంకితభావం, నాయకుల సమర్థ నాయకత్వంతో నేరేడుచర్లలో బిజెపి ఘన విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో  తాళ్ల నరేందర్ రెడ్డి,  చిలకరాజు కరుణాకర్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, గున్రెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శులు ఏమిరెడ్డి శంకర్ రెడ్డి, కాలం నాగయ్య, ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, సీనియర్ నాయకులు మెట్టు శ్రీనివాస్ రెడ్డి, మెట్టు మధుసూదన్ రెడ్డి, వురిమళ్ళ రామ్మూర్తి, బైరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పారెపల్లి అశోక్, చెరుకు రాము,  మల్గిరెడ్డి రఘునాథరెడ్డి, నాయకులు దేవిరెడ్డి నాగిరెడ్డి, కాల్వ సైదులు, గూడూరు చంద్రయ్య, మహిళా కార్యకర్తలు బుస్స విమల, ఏచూరి కృష్ణవేణి , నాగమణి తదితరులు పాల్గొన్నారు